ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22-06-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పాకిస్తాన్ తో సింధు జలాల ఒప్పందాన్ని ప్రభుత్వం ఎప్పటికీ పునరుద్ధరించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
2. ఇరాన్‌లోని ఫోర్డోతో సహా మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి జరిపిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.
3. ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురైస్ అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. లీడ్స్ లోని హెడింగ్లేలో జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సరికి ఇంగ్లాండ్ జట్టు 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది.

--------------------------

**SHAH - INTERVIEW**

పాకిస్తాన్ తో సింధు జల ఒప్పందాన్ని భారతదేశం ఎప్పటికీ పునరుద్ధరించదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాజస్థాన్ నుండి పాకిస్తాన్ కు ప్రవహించే అదనపు నీటి కోసం ప్రభుత్వం ఒక కాలువను నిర్మిస్తుందని అన్నారు. ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా... ఉగ్రవాదంపై ప్రభుత్వం పటిటమైన విధానాన్ని అనుసరిస్తుందని హోంమంత్రి అన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ సురక్షితమైన, ఉత్తమమైన పెట్టుబడి కేంద్రంగా ఉందని అన్నారు. ఇక్కడి పారదర్శక విధానాలు భారీ వినియోగదారుల మార్కెట్ కలిగిన ప్రజాస్వామ్య దేశమని అమిత్ షా అన్నారు. భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా

మారడానికి సిద్ధంగా ఉందని అమిత్ షా చెప్పారు.

**NSD**

----------------------------

## US STRIKE IRAN NUKES

ఇరాన్‌లోని ఫోర్డోతో సహా మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి జరిపిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లోని ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిందని, అనంతరం అమెరికా విమానాలన్నీ ఇరాన్ గగనతలం నుండి బయటకు వచ్చేశాయని ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు.

**NSD**

----------------------------

## EVE. ISRAEL-IRAN CONFLICT

ఇదిలా ఉండగా ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య నిన్న 9వ రోజు కూడా వైమానిక దాడులు కొనసాగాయి. ఇరాన్ అణు మౌలిక సదుపాయాలపై సైనిక దాడులు నిర్వహించింది. మధ్య ఇరాన్ లోని అణు కేంద్రాలపై, మౌలిక సదుపాయాలపై క్షిపణి దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ దాడిలో ఇరాన్ కమాండర్ సయ్యద్ ఇజాదీ మరణించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి పేర్కొన్నారు. తమ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసినట్లు ఇరాన్ దేశ మీడియా పేర్కొన్నప్పటికీ, ప్రమాదకరమైన వాయువులు ఏవి వ్యాపించలేదని, అలాగే, ఇరాన్ దక్షిణ ఇజ్రాయెల్ నగరంలోని బీర్షెబా, హైఫా ప్రాంతాలలో క్షిపణి దాడి నిర్వహించినట్లు తెలిపారు.

**NSD**

----------------------------

## MORN.SRI LANKA-OP SINDHU

ఆపరేషన్ సింధు కింద భారత పౌరులతో పాటు శ్రీలంక పౌరులను కూడా ఇరాన్ నుండి తరలించడంలో సహాయం చేసినందుకు భారత ప్రభుత్వానికి శ్రీలంక కృతజ్ఞతలు తెలిపింది. ఈ

సంఘీభావ చర్య శ్రీలంక, భారత్ ల మధ్య బలమైన, శాశ్వత భాగస్వామ్య సంబంధాలకు ఉదాహరణగా నిలుస్తుందని శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------------

**DGCA - AIR INDIA**

ఎయిరిండియా సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టర్ ప్రక్రియలో తీవ్రమైన ఉల్లంఘనలు పాల్పడినందుకు ముగ్గురు అధికారులను తమ బాధ్యతల నుంచి తొలగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఎవియేషన్ - DGCA ఎయిరిండియాను అదేశించింది. అంతర్గత క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఈ ముగ్గురిని తొలగించాలని, దీనికి సంబంధించిన వివరాలను 10 రోజుల్లో నివేదించాలని ఎయిరిండియాను ఆదేశించింది. DGCA తన ప్రకటనలో ఈ ముగ్గురు అధికారుల వల్ల అనధికార సిబ్బంది పేరింగ్స్, లైసెన్స్ ఉల్లంఘనలు, షెడ్యూలింగ్ ప్రోటోకాల్ లో కార్యాచరణ లోపాలు పునరావృతం అయ్యాయని DGCA ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------------

**OPERATION SINDHU-SL AND NEPAL**

ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూ పేరిట ఇరాన్ లో చిక్కుకుపోయిన భారత పౌరులనే కాకుండా పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక పౌరుల తరలింపు ప్రక్రియకు సహకారాన్ని భారత ప్రభుత్వం అందించింది. నేపాల్, శ్రీలంక ప్రభుత్వాల

నుండి అధికారిక అభ్యర్థనతో ఈ చర్యలు చేపట్టినట్లు ఎక్స్ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్రం తెలిపింది.

**NSD**

---------------------------

**IMD - WEATHER**

మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, తూర్పు రాజస్థాన్, దక్షిణ హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉప-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జార్ఖండ్, గంగా తీర పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, కేరళ తీరప్రాంత కర్ణాటకలలో ఈరోజు అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. తమిళనాడు, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో వేడి తేమతో కూడిన పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

రానున్న 5 రోజుల్లో తెలంగాణా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడతాయని, ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి ఋతు పవనాలు తెలంగాణలో బలహీనంగా ఉన్నాయని, గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల వర్షం కురిసింది అని వాతావరణ శాఖ తన నివేదికలో తెలియచేసింది.

**NSD**

---------------------------

**MIZORAM- DRUG SEIZE**

మిజోరంలో అస్సాం రైఫిల్స్, ఇతర సంస్థలు 11.53 కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు మహిళలతో సహా ఐదుగురు మాదకద్రవ్యాల వ్యాపారులను అరెస్టు చేశాయి.

**NSD**

---------------------------

**NIGERIA-BLAST**

నైజీరియాలోని ఈశాన్య బోర్నో రాష్ట్రంలో ఒక మార్కెట్‌లో వద్ద అనుమానిత మహిళా ఆత్మాహుతి బాంబు దాడిలో 12 మంది మృతి చెందగా, 30 మంది గాయపడ్డారు. ఆ మహిళ జనంలోకి చొరబడి, ఆధునిక పేలుడు పరికరాన్ని పేల్చివేసిందని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారని బోర్నో పోలీసులు తెలిపారు.

**NSD**

---------------------------

**MORN. BRAZIL-ACCIDENT**

బ్రెజిల్‌లోని శాంటా కాటరినా రాష్ట్రం, ప్రియా గ్రాండేలో నిన్న రాత్రి జరిగిన హాట్ ఎయిర్ బెలూన్ ప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందగా, 13 మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగినప్పుడు ఎయిర్ బెలూన్ లో 21 మంది ఉన్నారని కాటరినా గవర్నర్ - జోర్గిన్హో మెల్లో తెలిపారు. బెలూన్ లోపల మంటలు చెలరేగడంతో పైలెట్ బెలూన్‌ను కిందకు దింపుతుండగా అది పేలిపోయింది. బ్రెజిల్ అధ్యక్షుడు - లూయిజ్ సిల్వా మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

**NSD**

---------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

---------------------------

**INDIA ENGLAND - TEST CRICKET**

లీడ్స్ లోని హెడింగ్లేలో జరుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ తొలి టెస్టు మ్యాచ్‌లో రెండవ రోజు ఆట ముగిసే సరికి ఇంగ్లాండ్ జట్టు 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఓలీ పోప్ 100 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, భారత్ రెండవ రోజు తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 359 పరుగులతో ప్రారంభించి, వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన సెంచరీ చేయడంతో 471 పరుగులకు ఆలౌట్ అయింది.

**NSD**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వినవచ్చు.

---------------------

**Amit Shah**

Union Home Minister Amit Shah has said that India will never restore the Indus Water Treaty with Pakistan. He said the government will construct a canal to take excess water from Rajasthan flowing to Pakistan.In an interview with an English daily, the Home Minister said, the government's policy of zero tolerance against terrorism is intact. Mr Shah said the government is addressing the root causes of terrorism, be it in Kashmir, Naxal areas or the Northeast.He said, India is not just the safest and best, but the only place to invest in the world. Mr Shah said, India is a democratic country with transparent policies and a big consumer market.

He said the government has worked hard since 2014 to ensure the fruits of growth are spread evenly across the nation. He said India is poised to be a global economic powerhouse. The Minister said India's banking sector reforms and financial inclusion of the poor are a model for the world to study.

**MK MP-II 22.06.2025**

**INDIA ENGLAND - TEST CRICKET**

In the first match of the Anderson-Tendulkar Trophy, hosts England will resume their first inning from 209 for 3 against India's 471, on Day 3 at Headingley, Leeds today. When stumps were drawn yesterday, Ollie Pope was unbeaten on 100, while Harry Brook was yet to open his account. Jasprit Bumrah claimed all three of England's wickets.

Earlier, India resumed their first innings with an overnight score of 359 for 3. Put into bat first, the visitors initially looked in full control of the match, with brilliant centuries by opener Yashasvi Jaiswal, skipper Shubman Gill, and his deputy Rishabh Pant. <><><>

**<>NET/0400HRS**

**BAIG:AK NP-II 21.06.2025**

**NIGERIA-BLAST**

In Nigeria, a suspected female suicide bomber killed at least 12 people and injured several others at a fish market in northeastern Borno state, Nigeria. According to Borno state police, the woman, wearing an improvised explosive device, infiltrated the crowd before detonating it.

Local residents reported that at least 30 people were injured and were taken to the hospital.

Borno state of the African nation has been the epicenter of a 16-year-long insurgency.

**<>BAIG/ REUTERS /0214 HRS**

**MK MP-II 22.06.2025**

**MORN.SRI LANKA-OP SINDHU**

Sri Lanka has extended its sincere gratitude to the Government of India for the timely assistance in evacuating Sri Lankan nationals from Iran alongside Indian citizens under the Operation Sindhu. In a social media post, the Foreign Ministry of Sri Lanka stated that this act of solidarity exemplifies the strong and enduring partnership between Sri Lanka and India and is deeply appreciated by the people of the island nation.

**<><>cb/DIPENDRA/0405HRS**

**MK** **MP-I** **22.06.2025**

**MIZORAM- DRUG SEIZE**

In Mizoram, the Assam Rifles and other law enforcing agencies have seized drugs valued at 11.53 crore rupees and arrested five drug peddlers including two women. A Defence spokesperson said that acting on specific intelligence regarding movement of narcotics from Vaseikai to Lunglei, an Area Domination Party (ADP) was launched in the Lunglei district.

The ADP intercepted a suspected vehicle and recovered drugs with an estimated value of 10.43 crore rupees.

In two other separate operations, the Assam Rifles troops also seized foreign origin cigarettes valued at 81 lakh rupees and arrested three persons with heroin valued at 29 lakh rupees from Champhai district in Mizoram. <><>**SANYUKTA/IANS/0545HRS** <><><>

**MK** **MP-II** **22.06.2025**

**US STRIKE IRAN NUKES**

US President Donald Trump has said that a very successful attack on three nuclear sites in Iran has been carried out, including at Fordow. In a social media post, he said that the US has conducted the strikes on Iranian nuclear facilities at Fordow, Natanz and Isfahan, and that all planes are now out of Iranian airspace. His announcement shows that the United States has officially joined with Israel in attack on

Iran.<><><>SANYUKTA/BBC/Al Jazeera/0604HRS

**MK MP-II 22.06.2025**

**MORN. BRAZIL-ACCIDENT**

In Brazil, at least eight people died in a hot air balloon accident in Praia Grande, in the southern state of Santa Catarina, last night. Governor Jorginho Mello confirmed that 21 people were on board, with 13 survivors, including the pilot. The crash occurred near a health center. According to the pilot, a fire started inside the basket, prompting him to lower the balloon. When it was close to the ground, he instructed passengers to jump.

All survivors were taken to nearby hospitals.

Brazil's President Luiz Inácio Lula da Silva expressed condolences to the victims' families.

**<>CB/BAIG/ REUTERS/BBC/0411HRS**

**MK MP-I 22.06.2025**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast for heavy to very heavy rainfall in Madhya Pradesh, Konkan & Goa, Madhya Maharashtra, Gujarat, Eastern Rajasthan, South Haryana, Punjab, Uttar Pradesh, Himachal Pradesh, Uttarakhand, Sub-Himalayan West Bengal and Sikkim today. Very Heavy rainfall expected in Jharkhand, Gangetic West Bengal, Delhi, Kerala and Coastal Karnataka today.

Fishermen are advised not to venture over along and off Gujarat coast, entire Konkan coast, along and off the Somalia coast and adjoining sea areas, Oman and adjoining Yemen coast and adjoining sea areas, central and adjoining north, south Arabian Sea and many parts of northeast Arabian Sea.

Fishermen are also advised not to venture along and off north Andhra Pradesh coast, over many parts of central, southwest and northern parts of southeast Bay of Bengal and over the Andaman Sea. Hot and Humid conditions very likely in Tamil Nadu, Coastal Andhra Pradesh and Rayalaseema.

**<><>ANUPAM/0631HRS**